నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

మంగళవారం | డిసెంబర్ 24, 2024 | www.navatelangana.com

సత్వరమే ప్రజావాణి

దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రజావాణికి ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను అధికారులు సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వినతులు, ఫిర్యాదులను కలెక్టర్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావుతో కలిసి స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం (142) దరఖాస్తులు రాగా రెవెన్యూ, మున్సిపాలిటీ, పంచాయతీ, పింఛన్లు తదితర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంది రమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను పొందుపర్చాలని సూచించారు. మండలాలు, మున్సిపాలిటీల వారీగా సర్వే వివ రాలను సమీక్షించి సర్వే వేగవంతం చేయాలని అన్నారు. ఎన్యుమరేటర్‌లను అదనంగా ఏర్పాటు చేసుకొని త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఎం.పీ.డీ. ఓ.లు, తహసీల్దార్‌లు, మండల ప్రత్యేక అధికారులు సర్వేను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీ.అర్.డీ. ఓ నర్సింహులు, జెడ్పీ సీ.ఈ. ఓ వెంకట రెడ్డి, అర్.డీ. ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు కోల్పోయిన వారికి ..

ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- పట్టణ నిర్వాసితుల కమిటీ గౌరవ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

క్రిస్టియన్ పల్లి సర్వే నంబర్ 523 పట్ట స్థలాలు కోల్పోయిన నిర్వాసితులకు ఇంది రమ్మ ఇండ్లు ఇవ్వాలని పట్టణ నిర్వాసితుల కమిటీ గౌరవ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి కలెక్ట ర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వాసితులతో ధర్నా చేసి ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2018 సంవ త్సరంలో అప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బిచ్చుంపల్లి మౌలాలీ గుట్ట దగ్గర పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు పట్టా కూడా ఇచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం పట్టాలు ఉన్న వారందరికీ ఇందిరామ పథకం ద్వారా. ఇండ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష రాలు పార్వతమ్మ , ప్రధాన కార్యదర్శి యం మంగమ్మ ఉపాధ్యక్షురాలు వహీదా బేగం , అనురాధ, సైదా బేగం ,భార్గవి సహాయ కార్యదర్శులు గోవిందమ్మ అతియా బేగం సన్ను బేగం అంజమ్మ ప్రచార కార్యదర్శి రఘు గౌడు ఎం శ్రీను గోనాల రాములు కోశాధికారి పి పద్మ మహిళా సోదరి లు గౌసియా బేగం నాగమణి బీబీ ఫాతిమా రహిమాన్ ఖాతు న్ మమ్మద్ హాఫీదు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తదితరులు కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు ఎన్పీ.వెంకటేశ్, ఖాజా అజ్మత్‌అలీ, మహ్మద్ అవేజ్, షా ఫైసల్ , సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యకారక పరిశ్రమలను ఎత్తివేయాలి

- ముద్దం శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలంలో ఏర్పడిన కాలుష్యకారక పరిశ్రమలను వెంటనే ఎత్తివేయాలని బహుజన నిర్మాణ సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ యాదవ్ కోరారు. సోమవారం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, మహిళలతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... బాలానగర్ మం డల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో ఏర్పడిన పరిశ్రమల వల్ల కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటలు సక్రమంగా పండించలేకపోతున్నారని, బాధితులకు ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా సంబంధిత పరిశ్రమలు కోట్ల రూపాయలు లా భాలు నడుస్తున్నాయని వివరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కాలుష్య కారక పరిశ్రమలను ఎత్తివేసి కాలుష్య రహిత పరిశ్రమలుగా మార్చాలని బీఎస్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని స్పష్టం చేశారు. లేనిచో తమ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని జిల్లా అధికారులకు అంద జేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మల్లేష్, చిన్నయ్య, లక్ష్మయ్య, నర్సిం హారెడ్డి, యాదయ్య, యాదగిరి, యాదమ్మ, మల్లమ్మ, అనిత, సుజాత పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల మున్సిపాలిటీ 16వ వార్డులో గంజ్, ఎస్‌బీఐ బ్యాంకు పక్కన 15వ ఆర్థిక సంఘం రూ.4 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సి పల్ చైర్ పర్సన్ శ్రీమతి కోనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, స్థానిక కౌన్సిలర్ చవ్వా లలితతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నందకిషోర్, సతీష్,కోట్ల ప్రశాంత్ రెడ్డి ,కుమ్మరి రాజు,నాయకులు కోనేటి నరసింహులు, నాగరాజు, వెంకటేష్, కృష్ణారెడ్డి, రాజేష్, మోయిన్ పాల్గొన్నారు.

'రోస్టర్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలి'

నవతెలంగాణ - హన్వాడ

రోస్టర్ విధానంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బుధఆరమా నిర్మాణ కమిటీ జిల్లా అధ్యక్షులు పతేపురం బాలకిష్టయ్యతో పాటు సభ్యులు సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రోస్టర్ విధానంలో నిర్వహించేది ప్రతి ఐదు ఏళ్ల కు ఒక సారి గ్రామానికి జరిగే ఎన్నికలు అన్ని సామజిక వర్గాలైన ఎస్సీ జాతులకు సర్పంచ్ లు గా ఎన్నుకొనే అవకాశం ఉండేది అని అన్నారు. 2019లో జరిగిన పంచాయతీ రాజ్ ఎన్నికల్లో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరిగే రోస్టర్ విధానం గత తెలంగాణ ప్రభుత్వం రద్దు పరిచిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రోస్టర్ విధానంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నీరటి శ్రీనివాస్, గంగపురి రావుల కిష్టయ్య ,ఉషణయ్య పాల్గొన్నారు .

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలంలోని 37 గ్రామ పంచాయతీలలో ఇటీవల పెండ్లి చేసుకున్న యువతులకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సోమవారం చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గతంలో కంటే ప్రస్తుత చెక్కులను పంపిణీ చేయడంలో ముందంజలో ఉందని అన్నారు. ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వరాదని, నేరుగా బ్యాంకులో వేసుకోవాలని , పెళ్లికి చేసుకున్న అప్పులను తీర్చుకోవాలని సూచించారు . మొత్తం 56 చెక్కులను పంపిణీ చేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, కేఎస్ఆర్ వెంకటరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ ప్రతాప్, మార్కెట్ కమిటీ చైర్మన్ అశ్విని, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో అనిల్ కుమార్ రెడ్డి, ఉడిత్యాల, ఎంపీటీసీ ప్రదీప్ కుమార్ గౌడ్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దించుకోం..

- పత్తి కొనుగోళ్లలో అధికారుల ఆపసోపాలు
- క్వాలిటీ లేదన్న సాకుతో కొనుగోలుకు నోచుకోని పత్తి
- కాటన్‌మిల్లుల చుట్టూ తిరుగుతున్న రైతులు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో రైతులు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పత్తి కొనుగోళ్లలో సీసీఐ అధికారులు ఆప సోపాలు పడుతున్నారు. తేమ, కాయ ఉందన్న కారణం చూపి సీసీఐ ద్వారా కొనుగోలు చేయలేమని తేల్చి చెబుతున్నారు. దీంతో కిరాయి బండ్లలో పత్తిని నింపి మిల్లుల చుట్టూ తిరుగు తున్నారు. సీసీఐ ద్వారా అయితే... క్వింటాల్‌కు రూ. 7150లు బయట అయితే రూ.5 వేలకు మించి కొనుగోలు చేయడం లేదు. దిగుబడి తగ్గినా... ధర ఉంటే కనీసం పెట్టుబడి అయినా వస్తుందనుకున్నారు. సీసీఐ నిర్వాకంతో పత్తిని అమ్ము కోలేక పోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేసి నష్టాల నుంచి గట్టెక్కించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, గద్వాల జిల్లాల పరిధిలో అత్య ధికంగా పత్తి పంట సాగు చేస్తారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పెట్టుబడి మూడు రెట్లు పెరిగింది. పెట్టుబడికి దగ్గ దిగుబడి రాలేదు. వచ్చిన దిగుబడి సైతం అధిక వర్షాల వల్ల పత్తి నల్లగా మారింది. దీంతో సీసీఐ కొనుగోలు చేయ డానికి నిరాకరిస్తోంది. పత్తిని అమ్ముకోవాలంటే రైతులకు తల నొప్పిగా మారింది. తెలకపల్లి మండలం దాసుపల్లి గ్రామానికి చెందిన రాంరెడ్డి 10 ఎకరాలలో పత్తి సాగు చేశాడు. పెట్టుబడి ఐదు లక్షలు అయ్యింది. ఎకరాకు క్వింటాళ్ళ రావల్సి ఉండగా ఎనిమిది క్వింటాళ్లకు మించి రాలేదు. అమ్ముకోవడానికి ట్రాక్టర్‌లో పత్తి వేసుకొని మొదట తెలకపల్లి మండలం రాంరెడ్డిపల్లి మిల్లుకు తీసుకెళ్లాడు. అక్కడి నుంచి నాగర్‌కర్నూల్ మిలుకు తీసుకువెళ్తే.. పత్తి నల్లగా ఉందని దించుకోలేదు. చేసేది లేక గగ్గలపల్లి మిల్లుకు తరలించారు. అక్కడ సీసీఐ అధికారులు స్పంది ంచలేదు. చేసేది లేక కల్వకుర్తి సమీపంలో గల మిల్లుకు పత్తిని తీసుకువెళ్లాడు. మూడు రోజులుగా పత్తి అమ్ముకుందామని తిరిగినా... సీసీఐ అధికారులు స్పంది ంచడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పెద్దూరు గ్రామానికి చెందిన మరో రైతుకు సైతం ఇదే పరిస్థితి ఎదురైంది. తెల్ల బంగారానికి మంచి ధర ఉంటుందని నమ్మి పంట సాగు చేస్తే.. నిలవెల్లా ముంచిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్‌నగర్‌లో మొత్తం 82165 ఎకరాలలో పత్తి పంట సాగు చేశారు. 32866 బేళ్ల పత్తి దిగుబడి రావల్సి ఉంది. నారాయణపేట జిల్లాలో 167,155 ఎకరాలలో 66862 బేళ్ల దిగుబడి రావాల్సి ఉంది. నాగర్‌కర్నూల్‌లో 213532 ఎకరాలలో 85413 బేళ్లు, గద్వాలలో 130,740 ఎకరాలలో 52296 బేళ్ల దిగుబడి రావల్సి ఉంది. వనపర్తి జిల్లాలో 14500 ఎకరాలలో 5800 బేళ్ల దిగుబడి రావల్సి ఉంది. అయితే అధికారిక లెక్కల ప్రకారం మొత్తం దిగుబడిలో 40 శాతానికి మించి రాలేదు. ఒక వైపు పెట్టుబడి రాక మరో వైపు గిట్టుబాటు ధర రాక రైతులు (లువునా మునుగుతున్నారు. అధిక వర్షాలతో పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నది. 45 రోజులుగా ఎడతెరపి లేని వర్షాల కారణంగా పత్తి పూర్తిగా దెబ్బతిన్నది.

పత్తిని దించుకోమంటున్నారు..



మిల్లుల దగ్గరకు పోయి పత్తి కొనుగోలు చేయాలని అడిగితే అధికారులు స్పందించారు. క్వాలిటీ లేదని పత్తిని దించుకో మంటున్నారు. దీంతో ప్రయివేటులో అయితే క్వింటాల్‌కు ఐదు వేలకు మించి ఇవ్వడం లేదు. నాలుగు రోజులుగా ఐదు మిల్లులు తిరిగి నా.. సీసీఐ అధికారులకు దయ రావడం లేదు.

- రాంరెడ్డి, దాసుపల్లి గ్రామం, నాగర్‌కర్నూల్ జిల్లా

సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి..



నానిరకం పేరుతో పత్తి కొనుగోలు చేయడం లేదు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టానికి రైతులను బాధ్యులను చేయడం బావ్యం కాదు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే పత్తిని కొనుగోలు చేయాలి. లేనిచో రైతుల నుం చి తిరుగుబాటు తప్పదు.

- వెంకట్‌స్వామి, సీపీఎం జిల్లా కార్యదర్శి, గద్వాల

స్టేబుల్ రావడం లేదు. కాయలు ముగిరి పోయినాయి. దీంతో పత్తి తీసే సమయంలో కాయలు సైతం వచ్చాయి. కాయలు, ఆకులు , దూళి ఉందన్న కారణం చూపి సీసీఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పత్తిని పూర్తిగా సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

జీ.పీ కార్మికులకు రూ.18000 వేల వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి
- 27, 28 సమ్మె నోటీస్ అందజేత



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికులకు కనీసం రూ. 18 వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ విజ యేంద్ర బోయి, డీపీఓ పార్థసారథిలకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి , గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్య దర్శి ఎం. వెంకటేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ గత 30 ,40 ఏళ్లుగా పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనంతో కుటుంబాలను గడుపుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. కనీస వేతనం అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన రూ.18 వేల వేతనం అమలు పరచాలని, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ ,గ్రాట్యువిటీ, పెన్షన్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఐడెంటిటీ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం, 8 గంటల పని వారాంతపు సెల వులు తదితర వాటిని తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీల్లో సమ్మె జరగబోతుందని, 27వ జిల్లాలోని కార్మికులంతా మహబూబ్ నగర్ టౌన్ హాల్ కు హాజరుకావాలని, రెండో రోజు కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నా లో సామూహికంగా పాల్గొని జయప్రదం చేయాలని , సమ్మె సందర్భంగా ఎలాంటి పనులు చేయరాదని కార్మికులకు సూచించారు .

అమిత్‌షా రాజీనామా చేసే వరకు పోరాటం

- సీడబ్ల్యూ సీ మెంబర్ వంశీ చందర్ రెడ్డి
- అంబేద్కర్‌ను గౌరవించే వారు కాంగ్రెస్తో కలిసి రావాలి
- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు ,బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అవమాన పరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమీషా రాజీనామా చేసే వరకు దేశవ్యాప్తంగా పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ మెంబర్ వంశీ చందర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశంలో భారత రాజ్యాంగం మార్పే అంశంపై చర్చలో అధికార ప్రతిపక్ష పార్టీ పాల్గొంటుంటే అమీషా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా బలహీన వర్గాలలో ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. పార్లమెంట్లో జరిగిన ఈ దురదృష్టకరమైన రాజకీయ సంఘటన రాజకీయ పార్టీలను మేల్కొల్పి ఉద్యమాలకు ప్రోత్సహించాయని తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీ పాలన రెండు సిద్ధాంతాల మధ్య సాగిస్తున్నారని అన్నారు. విభజన సిద్ధాంతం బీజేపీది అయితే సమానత సిద్ధాంతం కాంగ్రెస్ అన్నారు. దేశ సంపదను కొంతమంది బడా పెట్టుబడుదారులకు బీజేపీ దోచిపెడుతుంటే పేదలకు న్యాయం చేసే పోరాటం కాంగ్రెస్ చేస్తుందన్నారు. 75 సంవత్సరాల భారత రాజ్యాంగం పట్ల బీజేపీ ప్రభుత్వానికి ఏ మాత్రం గౌరవం లేదన్నారు. మంగళవారం బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్థానిక పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏనాడు ఓట్లు సీట్ల కోసం పాలన చేయలేదని, ప్రజల సంక్షేమం కోసమే పని చేసిందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ పోరాటంలో కలిసి వచ్చే అన్ని పార్టీలు, వామపక్షాలు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు ఎంపీ వెంకటేష్, మూడో చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి జహీర్ అత్తర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బేక్కరి అనిత మధుసూదన్ రెడ్డి , మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర విద్య,వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయండి: టీఎస్ యూటీఎఫ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్/మిడ్జిల్

డిసెంబర్ 28,29, 30 తేదీలలో నల్గొండలో జరిగే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6 వ విద్యా వైజ్ఞానిక మహా సభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రవికుమార్, మిడ్జిల్ మండల అధ్యక్షులు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి, రమేష్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని మణికొండ ధర్మాపూర్ ఉన్నత పాఠ శాలలో ఎంఈఓ కృష్ణయ్య, మిడ్జిల్ మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి సుధాకర్ చేతుల మీదుగా వేర్వేరుగా ప్రచార వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ విద్యావైజ్ఞానిక మహాసభలు నల్లగొండలో డిసెంబర్ 28,29,30 తేదీలలో జరుగుతున్నాయని ఇట్టి మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావులతో లోతైన చర్చ జరుపబోతున్నామని తెలిపారు. ఈ మహాసభలకు మొదటిరోజు 28వ తేదీన ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి , రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. జంగయ్య చావ రవి, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, ఆంధ్ర జ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్, కు మారి అయిషీ గోష్ లు వివిధ అంశాలపై విద్యా సదస్సులో ప్రసంగిస్తారు. సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. ఆయా కార్యక్రమాల్లో టీఎస్ యుపిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నర్సింలు, రాజేందర్ గౌడ్ ,కోట్యా నా యక్, టీఎస్ యూ టీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అక్తర్ హుస్సేన్, అంజిలయ్య జిల్లా సాంస్కృతిక జిల్లా కన్వీనర్ ఇవి.శర్మ, మండల ఉపాధ్యక్షులు శాంతా బాయి, మం డల కార్యదర్శి వెంకటయ్య, శ్రీనివాస్, ఉపాధ్యా యులు చంద్రశేఖర్ రెడ్డి, నర్సప్ప, మధుసూదన్, కల్యాణి, శ్రీరాములు, జగదీష్ గౌడ్,అరుణ, హన్మంతు ,మల్లేష్, వెంకటేష్, శైలజ, ఆనిర్మల, క్రిస్టియానా, నిర్మల, మాధవి పాల్గొన్నారు.



ఘనంగా రైతు దినోత్సవం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

దేశానికి అన్నం పెట్టే రైతుల గుర్తుపెట్టుకునే రైతు దినోత్సవం సందర్భంగా సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులను శాలువాతో ఘనంగా సత్కరించినట్లు చైర్మన్ బేక్కరి అనిత మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా రైతు దినోత్సవం పురస్కరించుకొని రైతులను సన్మానించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందన్నారు. ఇప్పటికే రూ.2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసి రైతుల మనుషులలో స్థానం సంపాదించుకున్నామని తెలిపారు. మార్కెట్ కార్యదర్శి , సిబ్బంది , రైతులకు శాలువా లతో సత్కారించి లంచ్ బాక్స్‌లను గుర్తుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మహమ్మదాబాద్/ గండీడ్

ఉమ్మడి గండీడ్ మండల కేంద్రంలో పీఏసీఎస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గండీడ్ సొసైటీకి చెందిన రైతు చింత కింది రాములుని, టిజిసిఏబి వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోపరేటివ్ సెం ట్రల్ బ్యాంక్ చైర్మన్ సత్తయ్య రైతును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, డీజీఎం కిరణ్ కుమార్,మేనేజర్‌వెంకటయ్య,సూపర్‌వైజర్‌శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.


కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల పట్టణం కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడానికి, జడ్చర్ల ఎంఎల్‌ఏ అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు.. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు 4 వ వార్డు వేంకటేశ్వర కాలనీ, మాధవరావు కాంపౌండ్ లలో లబ్దిదారులను కలిసి వివరాలు సేకరించారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళు వచ్చేలా ఇంటింటి సర్వే నిర్వహించినట్లు 4 వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పెద్ది బాలకృష్ణ అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉమా మహేశ్వరి, మెప్మసీ.ఎల్.ఆర్.పీసునీత, వార్డుఆఫీసర్ అశ్విని, రామకృష్ణ పాల్గొన్నారు.

భర్త అదృశ్యం..

పోలీస్‌స్టేషన్‌లో భార్య ఫిర్యాదు



నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని తీగలపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ(38) ఈ నెల 16వ తేదీ నుంచి ఆచూకీ కనబడడం లేదని భార్య గీత పోలీసులకు ఫిర్యాదు చేసింది. బంధువుల దగ్గరికి వెళ్ళాడేమోనని వెతికి చూడగా బంధువులతో ఫోన్ లో ఎవరిని అడిగినా తమ దగ్గరకు రాలేదని తెలుసుకొని ఎక్కడ వెతికిన ఆచూకీ కనబడడం లేదని ఆచూకీ కనిపెట్టేందుకు పోలీసులను ఆశ్రయించింది. ఈ సందర్భంగా ఎస్సై విక్రం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

స్థల పరిశీలన



నవతెలంగాణ - జడ్చర్ల

మున్సిపాలిటీ 5వ వార్డ్ పరిధిలోని పందిరిగుట్ట వద్ద చెత్త సేకరణ, శుద్ధి కేంద్రంకు 6 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి సోమవారం పరిశీలించారు. పట్టణంలో త్వరగా డీఆర్‌సీసీ నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నందకిషోర్ గౌడ్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, సతీష్, కుమ్మరి రాజు, నాయకులు కోనేటి నర్సిములు, కృష్ణారెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | డిసెంబర్ 24, 2024 | www.navatelangana.com

ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలి



• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ- వనపర్తి

ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన ప్రత్యేక అధికారులతో వీసీ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వే నెమ్మదిగా జరుగుతున్న చోట ప్రత్యేకాధికారులు పర్య వేక్షిస్తూ సర్వేయర్లకు దిశ నిర్దేశం చేసి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండలాల ప్రత్యేకాధికారులు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అర్జీలను వేగంగా పరిష్కరించాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ-వనపర్తి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరిం చిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మ ణ్యంతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్ర జా సమస్యల పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 అర్జీలు వచ్చాయని తెలిపారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధి కారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాల వారిని ఆదరిస్తోంది

• రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



లవ్ ఫీస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల ప్రజలను, వారి విశ్వాసాలను సమానంగా ఆదరిస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెలచిన్నా రెడ్డి అన్నారు. సోమవారం ఆలివ్ మెన్నోనైట్ బ్రెట్లం చర్చిలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రైస్తవులకు ఏర్పాటు చేసిన లవ్ ఫీస్ట్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్‌తో కలిసి చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 క్రిస్మస్‌ను పురస్కరించుకొని క్రైస్తవులు ఉత్సవాలు జరుపుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లవ్‌ఫీస్ట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు. తాను జరుసలెం, బ్రేతలాం సందర్శించానని తెలిపారు. క్రిస్టియన్ మిషనరీ ద్వారా గొప్ప విద్యాలయాలు, వైద్య శాలలు ఏర్పాటు చేశారని కొనియాడారు. పిల్లలను బాగా చదించుకోవాలని అప్పుడే అభివృద్ధి సాధిస్తారని సూచించారు. ఆలివ్ యం.బి. చర్చి ప్రాంతంలోని పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలోని క్రైస్తవులకు క్రిస్‌మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పాస్టర్లకు పంచారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా క్రైస్తవులకు ఏర్పాటు చేసిన సహా పంక్తి భోజనంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్ర మణ్యం, మున్సిపల్ చైర్మన్ మహేష్, మాజీ జెడ్పీ చైర్మన్ ఆర్. లోక్‌నాథ్‌రెడ్డి, తాసిల్దార్ రమేష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, క్రిస్టియన్ సంఘం నాయకులు ప్రసాద్, జయానంద్, జానప్ప, బెంజమిన్, రొనార్డ్, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం



నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింతలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్ప మాలధారులకు అమరచింత పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం.అరుణ్‌కుమార్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ , అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేందర్‌రెడ్డి, మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగౌడ్ , బీసీ సెల్ మండల అధ్యక్షులు పోసిరి , విష్ణు యాదవ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమాన్ నాయక్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాష్, అమరచింత మండలం మాజీ యువజన అధ్యక్షులు శ్యాం కుమార్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహ విద్యార్థినులకు ప్రభుత్వం అందజేసిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్, బ్లాంకెట్లు, స్వెటర్లు, ఆట వస్తువులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాల్ని, ఈ సదుపాయాలను చక్కగా వినియోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వంటగదిని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు సూపర్వైజర్లు తినాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. హాస్టల్లో స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేసిన కలెక్టర్, మెస్ కమిటీ ఉందా అని సిబ్బందిని అడిగారు. వసతి గృహానికి వంట సామాగ్రి వచ్చినప్పుడు స్టాక్ రిజిస్టర్లో విద్యార్థులచే కచ్చితంగా సంతకం చేయించాలని సూచించారు. మెస్ కమిటీ వంట సామాగ్రి వచ్చినప్పుడు అది నాణ్యతగా ఉందో లేదో చెక్ చేసిన తర్వాతనే దించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి మల్లికార్జున్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాను మంత్రి వర్గం నుంచి తొలగించాలి

• మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి రవి



నవతెలంగాణ-వనపర్తి

పార్లమెంట్ సాక్షిగా డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను కేంద్రం మంత్రి వర్గం నుంచి తొలగించాలని మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి రవి డిమాండ్ చేశారు. మాలమహానాడు జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కులు కల్పించిన అంబేద్కర్ దళితులకు, బహుజనులకు దేవుడుతో సమానమని తెలిపారు. అంబేద్కర్‌పై అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేసినా మంద కృష్ణ స్పందించకపోవడమే కాకుండా అమిత్ షా ను సన్మానించారన్నారు. దీనిబట్టి అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను మంద కృష్ణ సమర్థించినట్లేనన్నారు. జమిలి ఎన్నికలతో పూర్తిగా రాజ్యాంగ స్వరూ పాన్ని మార్చాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని అమలు చేయాలని ప్రయత్నిస్తోందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిజ్జా సహదేవుడు, కోశాధికారి బి. నాగరాజు, మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, నాయకులు కురుమూర్తి, నరసింహ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఆశలను ఏఎన్ఎంలుగా గుర్తించాలి

• కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు
• వనపర్తికి చేరిన ఆశావర్కర్ల బస్సు జాత
• భారీగా తరలి వచ్చిన ఆశలు



బహిరంగ సభలో మాట్లాడుతున్న స్కైలాబ్ బాబు

నవతెలంగాణ-వనపర్తి

రాష్ట్రంలో ఆశా వర్కర్లను ఏఎన్ఎంలుగా గుర్తించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ వర్కర్ల బస్సు జాత సోమవారం వనపర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఆశా కార్యకర్తలు, నాయకులు బస్సు జాతకు ఘనంగా స్వాగతం పలికారు. పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి ధర్నా చౌక్ మరికుంట వరకు బతుకమ్మ బోనాలతో బస్సుజాత బృందంతో ఆశలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మరికుంటలో ఆశ వర్క ర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగసభకు స్కైలాబ్ బాబు పాల్గొని ప్రసంగించారు. ఆశ వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల మేనిఫెస్టోలో పెట్టిన రూ.18 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్, అర్హత గల ఆశ వర్కర్లకు ఏఎన్ఎంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి మాట్లాడుతూ ఇప్పుడు ఇస్తున్న పారితోషకం అనేక సంవత్సరాలుగా పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగానే వేతనాలు పెంచడం జరిగిందన్నారు. ఫిక్స్ వేతనం వచ్చే ఫిబ్రవరి బడ్జెట్ సమావేశంలో ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బస్సు జాత బృందం నాయకులు సునీత, సాధన,



బోనాలు, బతుకమ్మలతో బస్సు జాతకు స్వాగతం పలుకుతున్న ఆశలు

గంగమని, పద్మ, బాలమణి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్.రమేష్, సూర్యవంశం రాము, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు గిరిజ, భాగ్య, సత్యమ్మ ఇందిరా, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.బాల్రెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి, స్వేచ్ఛ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆదం రాజు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు భగత్, సీఐటీయూ జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మధు, రాణి, కవిత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

• సంయుక్త కిసాన్ మార్చ్ నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించికోవాలని సంయుక్త కిసాన్ మార్చ్ (ఎస్‌కేఎం) నాయకులు పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా, సీఐటీయూ, రైతు సంఘం, వ్యా.క.స, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, పీఎన్ఎం ఆధ్వర్యంలో నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకొని, రైతులపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టి నూతన వ్యవసాయ మార్కెట్ జీవో కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి, వ్యా.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ నల్ల వ్యవసాయ చట్టాలను మరో రూపంలో తీసుకువచ్చే పరిస్థితి చేస్తుందన్నారు. అందులో భాగంగా నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. దీనివల్ల కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా ఈ విధానం ఉందన్నారు. దీన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, అదే



వనపర్తిలో నూతన వ్యవసాయ మార్కెట్ జీవో కాపీలను దహనం చేస్తున్న ఎస్‌కేఎం నాయకులు

విధంగా పంజాబ్ సరిహద్దుల్లో రైతుల పోరాటం అనుచివేత ఆపాలని, వారిపై అక్రమ కేసులు పెట్టి గ్రేటర్ నోయిడా జైల్లో ఉన్న రైతులని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకుడు జగ్జీత్ సింగ్ దళ్లేవాలే ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. తక్షణమే రైతు సంఘాలతో చర్చలు జరిపి రైతు సంఘాల డిమాండ్లను ఆమోదించాలన్నారు. లేకుంటే ఎస్‌కేఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పరమేశ్వర చారి, డీవైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శివవర్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, తారాసింగ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, పీఎన్ఎం జిల్లా అధ్యక్షుడు నందిమల్ల రాములు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గట్టన్న, బీసన్న తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్‌కేఎం నాయకులు

ఆత్మకూరులో..

ఆత్మకూరు: ఆత్మకూరు అమరచింత మండల కేంద్రాల్లో సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అమరచింతలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఆది మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు నేత జగత్ సింగ్ 20 రోజులపాటు నిరాహార దీక్ష చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి వచ్చిన హామీలు అమలు చేయాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, మోహన్, శంకర్, పెంటన్న, మాసన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరు గాంధీచౌక్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వామపక్ష నాయకులు రాజు, రాబర్ట్, శ్రీహరి, మోష, బుచ్చన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను రద్దు చేయాలి

• ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు



నవతెలంగాణ-వనపర్తి

విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కే.ఈశ్వరరావు, బి.గోవర్ధన్ డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణంలోని తరుణి బ్లాంకెట్ హాల్లో ఆదివారం సీఐటీయూ అనుబంధ విద్యుత్ కార్మిక సంఘం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ టిజిఎస్‌పిడిసిఎల్ మహాసభ నిర్వహించారు. కంపెనీ అధ్యక్షుడు ఎస్ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి.కుమారచారి, అధ్యక్షుడు కే.ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.గోవర్ధన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థ లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ ఇవ్వాలని, విద్యుత్ ఉద్యోగులందరికీ జీపీఎఫ్‌అమలు చేయాలని, ఉద్యోగులపై పని భారాన్ని తగ్గించాలని, ఖాళీగా ఉన్న పోస్టులని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 1999 సంవత్సరం తర్వాత నియమితులైన విద్యుత్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అనంతరం యూనియన్ టీజీ ఎస్పీడీసీఎల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ కార్యదర్శి కే.సత్యం, యూనియన్ వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మస్తాన్, బాలరాజు, రామకృష్ణలు యూనియన్ రాష్ట్ర ఆఫీసు బేరర్స్ జె.బసవరాజు జి.సుధాకర్ జె.ప్రసాద్, రాజు, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సాంబయ్య, నాయకులు ఎస్.సురేష్ గౌడ్, ఎస్.రవీందర్, జి.రవీంద్ర ప్రసాద్, ఎం.బి.కృష్ణారెడ్డి, ఏ.కిరణ్ కుమార్, కె.రాజేశ్వర్, టి.వెంకన్న పి.శ్రీనయ్య, ఏ.మోహన్, సి.హెచ్ నాగేశ్వరరావు, ఎం.మున్నాలాల్, ఎం మోహన్, బి శ్రీరామ్ తదితరులు హాజరయ్యారు. ఈ మహాసభలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణం 2వ వార్డుకు చెందిన వేముల బాలస్వామి, శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి గ్రామానికి చెందిన పుష్పావతమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపి దహన సంస్కారాల కోసం రూ. 5వేల చొప్పున స్థానిక నేతల ద్వారా అందజేశారు. నగదు అందజేసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, కౌన్సిలర్ అక్కమ్మ, సీనియర్ నాయకులు బుర్రమోని రాములు యాదవ్, దయాకర్ రెడ్డి, గౌని యుగంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షుడు గంధం సునీల్ కుమార్, వార్డ్ ఇన్‌చార్జి వినయ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, నాగసానిపల్లి గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ మండగిరి చిన్న గోవిందు, కాంగ్రెస్ యువజన నాయకులు గొల్లవాల పరశు రాముడు తదితరులు ఉన్నారు.

పీవీ నరసింహారావు సేవలు ఎనలేనివి: ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

భారత మాజీ ప్రధాని, బహుముఖ ప్రజ్ఞశాలి, దివంగత పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ పీవీ నరసింహారావు దేశానికి ఆయన చేసిన సేవలను మరోసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంస్కరణలతో సంక్షోభ కాలాన్ని జయించి దేశాన్ని ముందుకు నడిపించిన పాలన సమర్థులు పీవీ నరసింహారావు అని కొనియాడారు. ప్రధానిగా ఆయన అమలు చేసిన సంస్కరణలు దేశగతిని



పీవీ నర్సింహారావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

మార్చాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావు సామర్థ్యాన్ని గుర్తించి దేశ ప్రధానమంత్రిగా నియమించిందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు వనపర్తి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత :ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ -మదనాపురం

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధు సూదన్ రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట నారాయణ ఏర్పాటుచేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు విద్యా, వైద్య రంగానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుం దన్నారు. ప్రభు త్వం విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసు కుంటుందని, అందులో భాగంగానే



విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ ఇస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడంతో పాటు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందన్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు మొదటి రోజే యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందజేశినట్లు తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి సీఎం కప్ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మండల విద్యాధికారి ఫారూఖ్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జల నాగన్న, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, నాయకులు రవీందర్‌రెడ్డి, ఆవుల రాఘవేంద్ర, సత్యశీల రెడ్డి, రామ కృష్ణ, శేఖర్‌రెడ్డి, మహేష్‌కుమార్, బాల స్వామి, మన్నెం, ఉపాధ్యాయులు, విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓకు సన్మానం

నవతెలంగాణ
- మదనాపురం

మదనాపురం మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఫారూఖ్ హుస్సేన్‌ను సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం మండలంలోని పాఠశా లల స్థితిగతుల గురించి చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న, జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దీన్, నాయకులు అంజద్ అలీ, ఖాజారాం, పాషా, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | డిసెంబర్ 24, 2024 | www.navatelangana.com



బస్సు జాతను విజయవంతం చేయండి

నవతెలంగాణ-వంగూరు

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్సు జాత మంగళవారం ఉదయం 9గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుంటున్న బస్సు జాత కార్యక్రమాన్ని వంగూరు మండల ఆశా వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కే.సూర్యకళ, బి.సూర్యకళ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో బస్సు జాత వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనయని వారు విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు నీటి మీద రాతలుగా మిగిలాయని అన్నారు. సంవత్సర కాలంలో సమస్యను పరిష్కరించాలని మంత్రులకు అధికారులకు ఎన్నోసార్లు విన్నవించిన నేటికీ పరిష్కరించలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, పెండింగ్ పల్స్ పోలియో, లెప్రసీ డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాండ్లు నిర్మల, అలివేల, లక్ష్మమ్మ, జ్యోతి, ఆశా వర్కర్స్ శ్యామల, వసంత, పార్వతమ్మ, సుజాత పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని గంగారం గ్రామంలో కీమ్యాతాండ సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేశ్‌రెడ్డి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి 2023-24 సంవత్సరం ఐదు లక్షల వ్యయంతో 90మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిద్దె రాములు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రామచంద్రనాయక్, ఆదివాసుల గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు వాల్యా నాయక్, అమృత్ రెడ్డి, వెంకటస్వామి, అవంతి, హరీశ్వర్ రెడ్డి, వీరన్న, మైనార్టీ నాయకులు ముక్తార్, నజీర్, ఖలీల్, సల్కరిపేట మాజీ ఎంపీటీసీ అంజి, కత్తి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీలో వరి విత్తనాలు

నవతెలంగాణ-వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీలో వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారిని శోభారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సబ్సిడీ వరి విత్తనాల కోసం గ్రామ వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఏవో తెలిపారు. వరి విత్తనాలు రకం కేఎన్ఎం-1638, ఎంటీయూ-1010 రకాలు 50శాతం సబ్సిడీతో, ఆర్ఎన్ఆర్-15048 100శాతం సబ్సిడీతో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లను తీసుకొని మండలం వ్యవసాయ కార్యాలయంలో కలవాలని సూచించారు.

మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలి

- ఎంపీడీవో బ్రహ్మచారి

నవతెలంగాణ-తాడూర్



మధ్యాహ్న భోజనం మెనూ ఖచ్చితంగా పాటించాలని ఎంపీడీఓ బ్రహ్మచారి ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని అంతారం, ఎట్టిదారిపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూని కచ్చితంగా పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పోలింగ్ స్టేషన్స్, నర్సరీ ప్రోగ్రెస్ పనులు అంతారం, ఎడిదేరిపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలించారు. కార్యక్ర మంలో హౌసింగ్ ఏఈ, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల అధ్యక్షులు గుమ్మకొండ భూషయ్య ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని బిజినపల్లి మండల, గ్రామ భూత్ 50, 51, 52, 53, 54, 55 భూత్ లలో నూతనంగా 12 మందితో కూడిన భూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి మాకం చంద్రకళ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నారాయణ చారి, మండల ప్రధాన కార్యదర్శులు జి.బాలస్వామి, కడారి క్రిష్ణ, సీనియర్ నాయకులు రఘుబాబు, భూత్ అధ్యక్షులు నరసింహ, పవన్, మనోహర్, శేఖర్, బాలకృష్ణ, మహేష్, పార్టీ కార్యకర్తలు సంతోష్, ఆంజనేయులు, వంశి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని తహసిల్దార్‌కు వినతి

నవతెలంగాణ-వెల్దండ



మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపట్టాలని సోమవారం ప్రజావాణిలో మండల కేంద్రానికి చెందిన కూన పాండు తహసిల్దార్ కార్తీక్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. డ్రైనేజ్ నిర్మాణానికి కాలనీవాసులం సహకరిస్తామని తహసీల్దార్‌కు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడతా మని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామని అన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో మంచి గుర్తింపు తేవాలి..

- పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్ రాజు

నవతెలంగాణ - ఊరుకొండ



విద్యార్థులు చిన్ననాటి నుంచి చదువుతోపాటు ఏకాగ్రతను, శారీరక దారుఢ్యతను పెంపొందించే క్రీడల పై ఆసక్తి చూపాలని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు అన్నారు. సోమవారం ఊర్కొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థి యండి.సద్దాం రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు వాలీబాల్ అండర్-17 విభాగంలో ఎంపిక అయ్యాడు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల కరస్పాడెంట్ సామల బాల్‌రాజు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జార్జ్, వైస్ ప్రిన్సిపాల్ రామ్, పీఈటీ బీమ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి వ్యక్తి జీవితం గణితంతో ముడిపడి ఉంది

- విశ్రాంత జిల్లా అధికారి విజయ్ కుమార్

తెలకపల్లి : ప్రతివ్యక్తి నిత్యం జీవితం గణిత శాస్త్రంతో ముడిపడి ఉందని విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర పితామ హుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని, గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళి మోహనచార్యులు, కరుణశ్రీ, శ్రీనివాసులు, మల్లేష్ గౌడ్, భాస్కర్, రవికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



కల్చరల్ మీటింగ్ హాల్ బ్రిడ్జ్ నిర్మాణానికి శంకుస్థాపన

నవ తెలంగాణ-వంగూరు



వంగూరు మండలం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో కల్చరల్ మీటింగ్ హాల్ నిర్మాణానికి, వంగూరు గ్రామం వెలుమలపల్లి గ్రామాల మధ్యలో బ్రిడ్జి నిర్మాణానికి డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కల్చరల్ హాల్, బ్రిడ్జి నిర్మాణం వీలైనంత తొందరగా పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, అల్వాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కామ మల్లయ్య, యాదగిరిరావు, గఫూర్, రఫీ, మల్లేష్, ఎర్రవోలు శ్రీను, మండల నాయకులు, జిల్లా నాయకులు, సంబంధిత అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు : ఎమ్మెల్యే

- ఇందిరమ్మ ఇల్లు మాడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-తాడూర్

అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు అందించనున్నట్లు ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఇందిరమ్మ ఇల్లు మాడల్ హౌసింగ్ నిర్మాణానికి మండల కేంద్రంలోని మండల సముదాయ ఆవరణంలో ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లును నిర్మించు కోవడానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలలో భాగంగా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే ముమ్మరంగా కొనసాగుతుందని అన్నారు. ఎలాంటి పై రాక ఖైరవీకారులకు అవకాశం లేకుండా నేరుగా ప్రభుత్వాధికారుల తమ ఇంటి దగ్గరికి వచ్చి తమ వివరాలను ఇల్లు పరిస్థితి ఎంతమంది నివసిస్తున్నారు. మొదలైన అంశాలను కులంక సంఘానికి తెలుసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీఓ బ్రహ్మాచారి, సింగిల్ విండో చైర్మన్ రామచంద్రారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంద మల్లయ్య, కొత్తపెల్లి వెంకటయ్య, కొత్త శ్రీనివాసులు, యార రమేష్, మాజీ డిప్యూటీ సర్పంచ్ బుచ్చయ్య, సంగమొలా కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలనలో రైతులకు ప్రాముఖ్యత : ఎమ్మెల్యే

బిజినేపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో విద్యా, వైద్యంతో పాటు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వ డం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం బిజినపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా రైతులకు సింకర్లులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో 31 వేల కోట్ల రైతుల రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు.

బిజినపల్లి మండలంలో నాలుగు విడుదలలో 7,329 మంది లబ్ధిదారులకు రూ.59 కోట్ల రుణాలను మాఫీ చేయ డం జరిగిందని తెలిపారు. త్వరలో రైతు బంధును కూడా రైతులకు అందించడం జరుగుతుందని, రైతుబంధు చిన్న, సన్నకారు రైతులకు అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాళ్ల గుట్టలకు కూడా రైతు బంధు ను అందించారన్నారు.



ప్రస్తుతం అలా లేకుండా వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక నిబంధనలు రూపొందించడం జరిగిందని, సాగు చేసే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీ రాములు, అగ్రికల్చర్ ఏవో నీతి రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కే.జగన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిద్దె రాములు, గంగనముని తిరుపతయ్య, సల్కరపేట మాజీ ఎంపీటీసీ జి.అంజి, కత్తి ఈశ్వర్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ పట్టణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) కొల్లాపూర్ పట్టణ ప్రథమ మహాసభ హెచ్.శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె.శంకర్ మాట్లాడుతూ గత సంవత్సరం క్రితం నుండి పెండింగ్‌లో ఉన్న, ఇ కుబేర్‌లో మూలుగుతున్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నాలుగు డీఏలు పెండిగ్‌లో ఉన్నాయని, 2023 జులై నుంచి పీఆర్సీని అమలు చేయాల్సి ఉందని, కానీ నూతన ప్రభుత్వం కూడా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని వారు అన్నారు. అదే విధంగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కెజిబివి, యుఆర్ఎస్, కాంటాక్ట్ ఉద్యోగ ఉపాధ్యాయులకు సాధారణ టైం స్కేల్ ఇచ్చి, కనీస వేతనాన్ని అమలు చేయాలని, 317జివోలో ఉన్న లోపాలను సవరించి,



వారు కోరుకున్న విధంగా తమ సొంత ప్రాంతాలకు బదిలీలు చేయాలని వారు కోరారు. అదేవిధంగా జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు యండి.రబ్బానిపాష మాట్లాడుతూ ఈ నెల 24న 5వ జిల్లా మహాసభలు నాగర్‌కర్నూల్ పట్టణంలో జరుగుచున్నాయని, ఇట్టి మహాసభలకు పలువురు మేధావులు హాజరవుచున్నారని, గత కార్యక్రమాలను సమీక్షించి, జిల్లా నూతన కమిటీని ఎన్నుకొని, భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం 18 మందితో పట్టణ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా హెచ్.శంకర్, ప్రధాన కార్యదర్శిగా బి.రాజేష్, ఉపాధ్యక్షులుగా జి.లక్ష్మమ్మ, ఎ.శ్రీనివాసులు, మోహన్ రాజు, కోశాధికారిగా మల్లయ్య, పీజీటీ బీసీ గురుకుల ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా కె.బాలాజి, మహిళ సబ్ కమిటి కన్వీనర్‌గా రమణి, ఆడిట్ కమిటి కన్వీనర్‌గా సూర్యశేఖర్, అకాడమిక్ కన్వీనర్‌గా రాధిక, వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్‌గా నారాయణ, కార్యదర్శులుగా డి.శివమ్మ, జ్యోతి, కెజిబివి, విజయశాంతి సోషల్ వెల్ఫేర్ గురుకుల, నాగలక్ష్మి కేజీబీవీ, ఫజియా బేగం, పవిత్రలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



చెంచు గిరిజనుల సమస్యలపై తహసీల్దార్‌కు వినతి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.అశోక్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం పరిధిలో గల చెంచుగూడాలలో చెంచు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కొల్లాపూర్ మండల పరిధిలో చెంచు గూడాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఆదివాసీలకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, విద్యుత్ సౌకర్యం, ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో పోడు భూముల హక్కు పత్రాలు పొందిన వారినీ ఆ భూములలో వ్యవసాయం చేసుకునేలా చర్యలు చేపట్టే విధంగా చూడాలని తహసీల్దార్‌ను కోరారు. లేనియెడల చెంచు గిరిజనులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు ఏ.వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు జల్లాపురం సురేందర్, మొల్ల చింతలపల్లి మాజీ సర్పంచ్ (ఆదివాసి) వెంకటస్వామి, గిరిజన సంఘం నాయకులు సేవ్య నాయక్, మహేష్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సూచకల్లో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

- ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట్ దాస్

నవతెలంగాణ-బిజినేపల్లి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రభుత్వం అమలుపరుస్తున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో నిర్దేశించిన లక్ష్యాన్ని 100శాతం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూర్తి చేయాలని, రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట్ దాస్ అన్నారు. సోమవారం బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి, బిజినపల్లి, పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం సూచించిన సికిల్ సెల్ పరీక్షలను ప్రతి ఒక్కరికి నిర్ధారణ పరీక్షలు క్షేత్రస్థాయిలో చేయాలని సూచించారు. వందరోజుల క్షయ ముక్తభారత్ కార్యక్రమాన్ని సూచించిన దినాలలో గ్రామలలో కార్యక్రమం ముందు గ్రామాలలో ప్రత్యేకంగా ప్రచారం చేస్తూ రోగులను గుర్తించి సూచించిన శిబిరానిలో రోగులకు తెమడ మరియు ఇతర పరీక్షలు చేయించాలని ఆయన సూచించారు. 30 సంవత్సరాల పైబడి అందరికీ సాధారణంగా అధిక ఒత్తిడి, డయాబెటిక్ పరీక్షలు చేయాలన్నారు. గతంలో ఉన్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సూచించిన మందలను నెలకు సరిపోను రోగులకు అందజేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తల ద్వారా ఇంటింటా సర్వే నిర్వహిస్తూ గర్భిణీలను నమోదు చేసిన వారికి అన్ని రకాల రక్త పరీక్షలు సాధారణ పరీక్షలు చేయాలని, ప్రతి గర్భిణిని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవమయ్యే విధంగా ప్రోత్సహించాలన్నారు. గిరిజనులకు ప్రత్యేకంగా సికిల్ సెల్ రక్త పరీక్షలు నిర్వహించి అంతర్జాలంలో నమోదు చేయాలని తెలిపారు. ప్రతి బుధవారం, శనివారం గుర్తించిన రోగులకు వ్యాధి నిరోధక టీకాలు 12 ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణకు తప్పనిసరిగా



వేయాలని వేసిన యొక్క టీకా వివరాలు తల్లిదండ్రులకు వాటి రక్షణ ఉపయోగాలు తెలియజేయాలని అన్నారు. అన్ని రకాల రక్త పరీక్షలకు రక్త నమూనాల సేకరించి టీటాగ్నస్టిక్ ల్యాబ్ పంపించాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న హోమియో, ఆయుర్వేదిక్ వైద్యుల సేవలు ఈ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ఎం.నారాయణస్వామి, డాక్టర్ టి.ప్రసన్న, డాక్టర్ మేఘనా రెడ్డి, బిజినపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది చంద్రశేఖర్, యాదగిరి, సుమిత్ర తదితరులు ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన తిక్కని ఎల్లమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు నేరాలపల్లి మనోహర్ భార్య అన్నమ్మ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి సంతాపం తెలిపి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయన్ని అందించారు. వారి వెంట గ్రామస్తులున్నారు.

మా భూములు మాకు చూయించండి

- కబ్జాదారులు భయాందోళనకు గురి చేస్తున్నారు
- ఊరుకొండ పేట రైతన్నల ఆవేదన

నవతెలంగాణ - ఊరుకొండ

గత 1970 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన బడుగు బలహీన వర్గాల ప్రజలకు జీవనోపాధి నిమిత్తం ఊరుకొండ పేట శివారులోని రెడ్య తండ సమీపంలో గల 186 సర్వే నెంబర్‌లో గ్రామానికి చెందిన సుమారు 70 మంది రైతులకు ఇచ్చిన భూమిని కొంతమంది తమ స్వార్థం కోసం కబ్జా చేశారని.. మా భూములు మాకు చూయించండి సారు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన 70 మంది రైతులు, మహిళ రైతులు అప్పటి ప్రభుత్వం 1970లో తమకు పట్టాలు ఇచ్చిందని.. మాకు ఇచ్చిన భూముల్లోకి వెళితే కొంతమంది స్వార్థపరులు తమ స్వలాభాల కోసం మమ్మల్ని భూముల్లోకి రానివ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. మా భూములు మాకు టిఫన్ ప్రకారం చూపించాలని ఊరుకొండ పేట రైతన్నలు తమకు ఇచ్చిన ప్రొసిడింగులు, పాస్ పుస్తకాలు చూయిస్తూ వినూత్న రీతిలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. రైతులకు మద్దతుగా ఓబీసీ జిల్లా అధ్యక్షులు, నర్సంపల్లి మాజీ సర్పంచ్ వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ 186 సర్వే నెంబర్‌లో గల 97ఎకరాల భూమిని పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి అసలైన పట్టాదారులకు భూములు చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తహసిల్దార్‌కు వివరించారు. వివిధ డిమాండ్లతో కూడిన వేద పత్రాన్ని తహసిల్దార్ రామ్ కోటికి అందజేశారు. కార్యక్రమంలో ఊరుకొండ పేట గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష

నవతెలంగాణ -కల్వకుర్తి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కల్వకుర్తి న్యాయస్థానం ఇద్దరికీ జైలు శిక్ష విధించింది. తర్నికల్ గ్రామానికి చెందిన గొడుగు మహేందర్‌కు రెండు రోజుల జైలు శిక్ష వంద రూపాయల జరిమానా విధించారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన తుప్పల నర్సింహ్మకు మూడు రోజుల జైలు శిక్షతోపాటు 100 రూపాయల ఫైన్ విధించినట్లు కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. న్యాయమూర్తి కావ్య డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారికి జై శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహ నాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రెండు బైకులు ఢీ.. ఒకరి మృతి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో ఆదివారం రెండు బైకులు ఢీకొని పెద్ద కార్పాముల గ్రామానికి చెందిన బండారు కొండా రెడ్డి గ్రామాల్లోని పాలబోతులో పాలు పోసి తిరిగి వెళుతుండగా చిన్న కార పాముల గ్రామా నికి చెందిన మద్దటి మల్లేష్ బైకును అతి వేగంగా నడుపుతూ కొండా రెడ్డి స్కూటీకి ఢీకొనగా కొండారెడ్డి తలకు తీవ్ర గాయాలై రక్తస్రావం కావడంతో ఆయన అక్కడి అక్కడే మృతి చెందినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. సోమవారం మృతుడు కొండారెడ్డి భార్య రేణుక సోమవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతుడిని ఆస్పత్రికి పంపించి పోస్టు మార్టం నిర్వహించి నట్లు తెలిపారు. రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేల స్వభావాన్ని బట్టి పంట సాగు చేయాలి

- జిల్లా సహాయ సంచాలకులు టి వాసు
- ప్రత్యామ్నాయ ఎరువులపై అవగాహన

నవతెలంగాణ- తెలకపల్లి

రైతులు నేల స్వభావాన్ని బట్టి పంటలు సాగు చేసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు టి.వాసు అన్నారు. సోమవారం మండల పరిధిలోని దాసుపల్లి క్లస్టర్ రైతు వేదికనందు రైతులకు, ఎరువుల వ్యాపారం చేసే డీలర్ల అందరికీ నాగర్‌కర్నూల్ డివిజన్ స్థాయి అవగాహన సమావేశం జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ డీఏపీ ఎరువుల వాడకానికి ప్రత్యామ్నాయంగా కాంప్లెక్స్ ఎరువుల వాడకం పైన రైతులకు అవగాహన కనిపించారు. చౌడు నెలల శాతం ఎక్కువగా ఉన్నందున రైతులు నేల స్వభావాన్ని బట్టి పంటలు అదేవిధంగా కాంప్లెక్స్ ఎరువుల వాడకంపై కీలకమైన విషయాలను వివరించారు. రైతులు పంటలకు అనుగుణంగా మైక్రో న్యూట్రియన్స్ అదేవిధంగా బయో ఫెర్టిలైజర్స్‌ను, జీవన ఎరువులను వాడుకుని పంటల సాగును మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రస్తుత పంటల చీడపురుగుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, డైరెక్టర్ వి.రాజ మహేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నర్మద, వ్యవసాయ విస్తరణాధికారులు నవీన్ కుమార్, సంతోష్, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.





ప్రజావాణికి 21 ఫిర్యాదులు

నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి ఫిర్యాదులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్వీకరించారు. మొత్తం 21 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి, ప్రజాదర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు ప్రజావాణి సమావేశ మందిరంలోనే అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ శాలం, ఆర్డీవో రామచందర్, ఏవో జయసుధ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నెలవారి నేర సమీక్ష సమావేశం



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజల భద్రతపై భరోసా కల్పిస్తూ ప్రజలకు సేవలు అందించాలని అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించి, పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలని అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సీసీటీవిలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి లింగయ్య, సీఐ లు శివ శంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాజు, రామ్ లాల్, రమేష్, రాము, భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, కృష్ణం రాజు, వసంత, సునిత ఏఎస్ఐ బాలయ్య, తది తరులు పాల్గొన్నారు.

ఏడవ వార్డులో కొత్త మోటర్, స్టార్టర్ ఫిట్టింగ్



మక్తల్ : మక్తల్ పట్టణంలోని వెంకటరమణ కాలనీ ఏడవ వార్డులో నీటి సమస్య ఎక్కువగా ఉందని గతంలో ప్రభుత్వ పరంగా బోరు వేసి, నీళ్ల ట్యాంకు నిర్మించి తాగునీటి సమస్యకు కొన్ని రోజులుగా ఉపశమనం లభించింది. గత కొన్ని రోజులుగా బోరు మోటర్,స్టాటర్ చెడిపోయి నీటికి ఇబ్బంది ఉండడంవల్ల , మున్సిపాలిటీకి ఇట్టి సమస్యను వివరించగా వారు కొత్త మోటర్ స్టార్టర్‌ను మున్సిపాలిటీ సిబ్బంది ఫిట్ చేశారు. అలాగే మున్సిపాలిటీ నుంచి కాలనీలో డ్రైనేజీలు, రోడ్లు వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. నీటి సమస్యను తీర్చిన మున్సిపల్ అధికారులకు, కౌన్సిలర్ కు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏడో వాడు మున్సిపల్ కౌన్సిలర్ జ్యోతి రాజేష్ గౌడ్,మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యం గౌడ్, మున్సిపల్ సిబ్బంది అనిల్,బాబు, అంజి, బాలస్వామి, కాలనీవాసులు శ్రీరామ్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మర్రికి
మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఇటీవల మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తండ్రి మర్రి జంగిరెడ్డి మరణించడంతో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి సోమవారం ఆయనను కలిసి పరమార్శించి ఓదార్చారు. తిమ్మాజీపేట మండలం స్వగ్రామమైన నేరలపల్లికి చేరుకొని మర్రి జంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట స్థానిక నాయకులు జోగు ప్రదీప్, వేణుగోపాల్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, రజాక్ తదితరులు ఉన్నారు.

పాస్టర్లకు బట్టలు, ఆర్థిక సహాయం అందజేత

తిమ్మాజీపేట : మండల కేంద్రంలో ఉన్న హోలీషాలేము చర్చిలో సోమవారం గ్రామానికి చెందిన విగల విజయ్, దానం బాలరాజు క్రిస్మస్ పండగ సందర్భంగా 15 మంది పాస్టర్లకు బట్టలు, ఆర్థిక సహాయం అందచేశారు. జిల్లా కేంద్రంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న పాస్టర్లకు విగల విజయ్ గత ఏడు సంవత్సరాలుగా పాస్టర్ల దంపతులకు ప్రతి క్రిస్మస్ పండగకు బట్టలను అందజేస్తున్నారు. అలాగే ప్రతినెల ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హోలీశాలేము చర్చి చైర్మన్ దేవదాస్ సంఘ సభ్యులు ఉన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌ను కలిసిన
స్వేరో రాష్ట్ర నాయకులు గిద్ద విజయ్ కుమార్

తిమ్మాజీపేట : వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందిన ప్రొఫెసర్ తెలుగు పండితులు కాసింను సోమవారం స్వేరో రాష్ట్ర నాయకులు గిద్ద విజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించారు.

కలెక్టరేట్ ఏవోకు ఫిర్యాదు



నవతెలంగాణ-నారాయణపేట

ఆదివారం నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో హెచ్.పీ గ్యాస్ గోదాంలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన కార్మికుడి కుటుంబానికి రూ.50 లక్షలు, గాయపడ్డ వారికి రూ.25 లక్షలు నష్ట పరిహారం చెల్లించి, ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, అంజిలయ్య గౌడ్, బాల్‌రామ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో జయసుధకు సోమవారం వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీ యజమాని అక్రమ వ్యాపారంలో భాగంగా కార్మికుడు బలయ్యాడని అన్నారు. సివిల్ సప్లై జిల్లా అధికారి నిర్లక్ష్యం కారణం కూడా ఈ సంఘటనకు తోడైందన్నారు. కార్మికుడు చనిపోవడం మరో ఇద్దరు కార్మికులు తీవ్ర గాయాల పాలయ్యారని తెలిపారు. బాధ్యులైన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గుండెగారి దస్తప్ప, కనకప్ప, మహేష్, ఎం.దస్తప్ప, రాములు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని..
ఉప సంహరించుకోవాలి

- **సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కేఎం)**



నవతెలంగాణ-నారాయణపేట

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్తంగా నిరసనలో భాగంగా సంయుక్త కిసాన్ మోర్చ పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదా ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. యాదగిరి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిలయ్య గౌడ్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు సలీం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ జాతీయ వ్యవసాయ మార్కెట్ బిల్లును తీసుకవచ్చి దేశ రైతాంగానికి గిట్టుబాటు ధర లేకుండా చేయడం ప్రధానికి తగదన్నారు.

ముసాయిదా బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమ సందర్భంగా దేశ రైతాంగానికి ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలని నవంబర్ 26న రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లే వాల్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ సోమవారానికి 27 రోజులు గడిచాయని ఆరోగ్యం క్షీణిస్తుందని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దేశ రైతాంగ దురదృష్టకరమన్నారు.

రైతు సంఘాలతో చర్చలు చేసి జగ్జీత్ సింగ్ దలేవాల్ ప్రాణాలు కాపాడాలని అన్నారు. హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రైతులు తమ భూములను ప్రాజెక్టులు, రోడ్లు, పరిశ్రమలకు వ్యవసాయ భూమి సేకరిస్తున్న సందర్భంగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా నష్టపరిహారం ఇవ్వాలని, రైతులు పండిస్తున్న అన్ని పంటలకు స్వామినాథన్ సిఫారసుల కనుగుణంగా రైతు పెట్టుబడిపై 50శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలని తదితర 11 డిమాండ్లతో శాంతియుతంగా ఉద్యమి స్తుంటే రైతు నాయకులపై కేసులు పెట్టి నోయిడా జైల్లో బంధించిన నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై హత్యాయత్నం, కుట్రలకు పాల్పడ్డ పోలీస్ కమిషనర్ లక్ష్మీ సింగ్ తదితరులపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. శాంతియుతంగా తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తున్న అన్నదాతలపై ఉక్కు పాదం మోపుతూ అణచివేతను ఆపి సామరస్య పూర్వకంగా చర్చలు చేసి వారి న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, వ్యవసా య కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, కార్యదర్శి ప్రశాంత్, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు రాములు, రామకృష్ణ, సుభాష్, తాయప్ప, దస్తప్ప, చంద్రాములు, బాబు పాల్గొన్నారు.

సత్వరమే ఫిర్యాదులను పరిష్కరించాలి

- **ఎస్పీ యోగేష్ గౌతమ్**

నవతెలంగాణ - నారాయణపేట

సత్వరమే ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 6 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ,ఎస్ఐ లకు చరవాణి ద్వారా సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారాదని ఫిర్యాదు దారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకు వచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచ రాదని వాటిని వెంటనే సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు.

ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.



సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 70 మొబైల్ ఫోన్లు రికవరీ..



మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేయాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 70 మంది బాధితుల మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ఎస్పీ చేతుల మీదుగా సోమవారం సెల్ ఫోన్ బాధితులకు అందజేశారు. మొత్తం 70 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. వాటి విలువ దాదాపు రూ. 10.50 లక్షలు ఉంటుందని అన్నారు. మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పచెప్పారు. మొబైల్ ఫోన్లు తీసుకున్న బాధితులు జిల్లా ఎస్పీకి, రికవరీ చేసిన పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు ఎవరు కూడా ఇలాంటి పత్రాలు లేని పాత మొబైల్ ఫోన్లను కొనరాదని సూచించారు. మొబైల్ ఫోన్లు పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మొత్తం 70 ఫోన్ లను నూతన టెక్నాలజీ ఐటీ కోర్ నుంచి ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగిందని అందుకు ఐటీ కోర్ ఎస్సై వసంత, కానిస్టేబుల్ రమేష్‌లను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి ఎన్. లింగయ్య, సీఐలు శివ శంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేసిన పనిని గుర్తించి..
స్కావెంజర్‌గా నియమించండి

- **డీఈఓకు వినతి పత్రం**

నవ తెలంగాణ - ఊట్కూర్



తన తండ్రి దాదాపు 40 సంవత్సరాలు పాటు పాఠశాలలో పని చేస్తు ఐదు సంవత్సరాల నుంచి పక్షవాతం వ్యాధితో చేతకాకపోవటంతో ఇబ్బందిగా మారడంతో తనకు తండ్రి స్థానంలో కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్కావెంజర్‌గా అవకాశం కల్పించాలని జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేయడం జరిగిందని కొత్తపల్లి గ్రామానికి చెందిన బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి.. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్కావెంజర్ నియమకంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పుడు పద్ధతిని అనుసరించి కొత్త వారిని స్కావెంజార్ నియమించడం సరైంది పేర్కొన్నారు గ్రామ పాఠశాలలో దాదాపు 40 సంవత్సరాల నుండి తన తండ్రి స్లీపర్‌గా పనిచేసేవారు గత ఐదు సంవత్సరాల క్రితం పక్షపాతం వ్యాధి రావటంతో ఆయనకు చేత కాకపోవటంతో తనను అవకాశం ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తనకు పూర్తిగా మరొకరికి చైర్మన్‌లను ఎన్నుకునే విధంగా ఓటింగ్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పాఠశాలలో 60 మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఉండగా పదిమంది వస్తే వారిని ఎవరిని నియమించాలో చేతులెత్తేశారన్నారు. గ్రామ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి స్పందన రాకపోవడంతో చిట్టీలు వేసి తీయమన్నారు ఇద్దరికీ సమానంగా రావడంతో తనకు ఒక ఓటు ఉంటుందని తనకు నచ్చిన వ్యక్తికి బహిరంగంగా ప్రకటించి తన పక్షపాతాన్ని చూపారని ఆయన పేర్కొన్నారు. ఇదే పద్ధతిని గ్రామస్తులు వ్యతిరేకించిన ఇదినా ఇష్టమని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తన తండ్రి పని చేసిన తమ కుటుంబానికి న్యాయం జరగలేదని వీటిని దృష్టిలో ఉంచుకొని తనను స్కావేంజర్‌గా నియమించాలని కోరారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

నవతెలంగాణ- ఊట్కూర్

ఊట్కూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. గ్రామంలో ప్రజా పాలనలో దాదాపు 2838 దరఖాస్తు వచ్చినట్లు సమాచారం వీటిలో దాదాపు 480దాకా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయడం జరిగిందని స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ గ్రామంలో ఆరుమంది విడివిడిగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం.. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు.

ప్రతి ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి పూర్తిస్థాయి వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వివరాలు సేకరించడంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో జరిగే సర్వేను ఎప్పటికప్పుడు దగ్గరుండి పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు.

సర్వర్ ప్రాబ్లం..

మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు.. గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. సర్వేలో భాగంగా ఫీల్డ్‌లో వెళ్ళినప్పుడు సర్వర్ ప్రాబ్లమ్ అవుతుందని ఇందిరమ్మ ఇల్లు సర్వే చేసే సర్వేలకు సమస్య ఎదురవుతోంది.



దీంతో అనుకున్న స్థాయిలో సకాలంలో పనులు జరగటంలో ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు. సర్వర్(ప్రాబ్లం) సమస్య లేకుంటే పనుల్లో కొంత మేరకు అంతరాయం లేకుండా ఉంటుందని తెలుస్తుంది.



సర్వే పనులను వేగవంతం చేయాలి : ట్రైనింగ్ కలెక్టర్

ఇందిరమ్మ ఇళ్ల సర్వే అన్ని వివరాలను యాప్ లో సక్రమంగా నమోదు చేయాలని అలాగే సర్వే పనులు వేగవంతం చేయాలని ట్రైనింగ్ కలెక్టర్ అన్నారు సోమవారం మండల పరిధిలోని తిప్రస్ పల్లి మల్లేపల్లి గ్రామాలలో జరుగుతున్న ఇంద్రమ్మ ఇండ్ల సర్వే క్షేత్రస్థాయిలో వివరాలను అడిగి తెలుసుకున్నారు సర్వేలో చేపడుతున్న విధానాన్ని అలాగే సర్వేలు నమోదు చేస్తున్న వివరాల ఎంపీడీవో ధనంజయ గౌడ్ సర్వే చేస్తున్న వారి దగ్గర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే చేపడుతున్న పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మెటల్ రోడ్డు పనులకు భూమి పూజ



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి - రాచూర్ గ్రామాల మధ్యలో గల మెటల్ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం అజూర్ పవర్ 37 ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న హజూర్ పవర్ 37 ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రోడ్డు నిర్మాణానికి నిధులు సహకరిస్తుందన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు సహకరిస్తున్న కంపెనీ ప్రతినిధులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అధికారులు సైట్ ఇంజనీర్ మౌనేష్, ఇంచార్జ్ సుధీర్, టెక్నీషి యన్స్ గోవింద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, యువ నాయకులు హరికిషన్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, నాయకులు పర్వతాలు, గుత్తి వెంకటయ్య, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కదారి శ్రీనివాస్ యాదవ్, జంగారెడ్డి, రమాకాంత్ రెడ్డి, తాజుద్దీన్, గండి కోట రాజు, పడకంటి వెంకటేష్, చంద్రశేఖర్, రాజ్, శివ, రాములు, భక్య నాయక్, గోపాల్, నరేష్, మల్లేష్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.10వేల వేతనం చెల్లించాలి

- **మధ్యాహ్న భోజనం పథకం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ.వెంకటేష్**

నవ తెలంగాణ-ధన్వాడ



తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజనం కార్మికులకు ప్రతి ఒక్కరికీ నెలకు వేతనం కింద పదివేల రూపాయలు చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ.వెంకటేష్ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజనం కార్మికులకు ప్రతి నెల పదివేల వేతనం అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని లక్ష్యం నెరవేరాలంటే ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా తరగతితో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి 25 రూపాయలు మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. కోడిగుడ్లు గ్యాస్‌తో సహా వంట సరుకులు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలన్నారు. వంట కార్మికులకు ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ అమలు చేయాలన్నారు. వంట బిల్లులు కులాల పేర్లతో కాకుండా ఒకేబిల్లుగా చెల్లించాలన్నారు. అల్పాహారం పై పునర్ సమీక్ష చేసి టిఫిన్ మెనూ కింద 30 రూపాయలకు పెంచాలన్నారు. రాగిజావకు ఒక విద్యార్థికి రెండు రూపాయలు చెల్లించాలన్నారు. నారాయణపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం కింద అందవలసిన పెండింగ్ బిల్లులు రూ.154,58297లు ప్రభుత్వం ఆధ్వర్యంలో చెల్లించేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఇట్టి బిల్లులు అనేక పోరాటాలతో, ఆందోళనలు నిరసనలు కార్యక్రమాల ద్వారా సాధించడం జరిగిందని వివరించారు. నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద, ధన్వాడ, ఊట్కూరు, కృష్ణ, నారాయణపేట, మాగనూరు, మక్తల్, నర్వ కోస్గి మండలాలకు బిల్లులు మంజూరైనట్లు ప్రభుత్వం ఇటీవల విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు నారాయణపేట జిల్లా అధ్యక్షురాలు రేకమ్మ, ప్రధాన కార్యదర్శి జ్యోతి, మహాలక్ష్మి, సహాయ కార్యదర్శి సువర్ణమ్మ, కమిటీ సభ్యులు మాణిక్యమ్మ అనంతమ్మ, లక్ష్మమ్మ, సత్యమ్మ, దేవమ్మఅనురాధ, తదితరులు పాల్గొన్నారు.

వరి కనుగొలు కేంద్రంలో భారీ అవకతవకలు

- క్వింటాల్‌కు అదనంగా రెండు కేజీల తరుగు
- బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అయిజ మండలం పులికల్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రంలో జరిగిన అవకతగలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌ని కలిసి రైతుల పక్షాన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడారు. పులికల్ కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అక్రమాలపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేశామన్నారు. ఏపీఎం నీ, సీసీని రైతులను బ్లాక్ మెయిల్ చేస్తూ సామాన్య రైతులకు టోకెన్‌లు ఇచ్చి 10 రోజులైనా కూడా బ్యాగులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు కాంగ్రెస్ నాయకులకు కొమ్ము కాస్తూ గన్నీ బ్యాగులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో ఉంచుతున్నారన్నారు. ప్రజలను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తూ నేను చెప్పినట్లే వింటేనే వరి పడతాను లేకుంటే లేదని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. తక్షణమే అవకతవకలు చేసిన వారిపైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

నేడు అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ - ఇటిక్యాల / ధరూర్

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గద్వాల్ జిల్లా కేంద్రంలో మంగళవారం కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మ దహనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకెపోగు రాంబాబు తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ బెహెన్ మాయావతి ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని వై ఎస్ ఆర్ చౌరస్తాలో ఉదయం11:00 నుంచి 11:30 ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న హాజరు కాను న్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి బీఎస్పీ నాయకులు, కార్య కర్తలు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మహిళల ఆరోగ్యమే సమాజ శ్రేయస్సు

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సమాజంలో ఆడపిల్లలు చదువు విజ్ఞానం ఆరోగ్యం తమ భద్రతకు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, ఈ సమాజంలో వస్తున్న మార్పులను అధిగమించుటకు కృషి చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నర్మద సూచించారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీవిద్య ఒకేషనల్ కాలేజీ లో విద్యార్థులకు మహిళల ఆరోగ్యమే సమాజ శ్రేయస్సు అనే అంశం పై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా డాక్టర్ శిరీష హాజరై మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం , సమాజం బాగుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు పద్మ రత్నమ్మ , ఐద్వా నాయకులు రాణి, సునీతా, పద్మ కాంతమ్మ శిరీష తదితరులు పాల్గొన్నారు.

కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- డాక్టర్ ప్రేమ్ కుమార్



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ్మాను సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ కోరారు. సోమవారం మంత్రి కార్యాలయంలో ఆయన్ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేస్తున్న ల్యాబ్ టెక్నిషియన్లు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ నర్సులు ఎన్నో ఏళ్ళు గా వెట్టి చాకిరీ చేస్తూ జీవనం గడుపుతున్నారని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నీ కలిసి విన్నవించినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలో వారి సేవలు ఎంతో అమూల్యమైనవని అన్నారు.ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ నియామకాల్లో 50శాతం మార్కులు వెయిటేజ్ ఇవ్వాలని, ఎక్స గ్రేసీయా, ఆరోగ్యభీమా వర్తింపజేయాలని, ఎటువంటి రాత పరీక్ష లేకుండా వారిని రెగ్యులరైజ్ చేయా లని, జనాభా ప్రాత పదికన సబ్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ - మహమ్మదాబాద్

విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ధర్మాపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని ధర్మాపూర్ గ్రామానికి చెందిన కావలి వెంకటయ్య, కావాలి లాలయ్య ఇద్దరు కలిసి మల్కచెరువులో చేపలు పట్టడానికి వెళ్లి తిరిగి వస్తుండగా గ్రామ శివారులో వెంకట్ రెడ్డి అనే రైతు పల్లిచేనుకు పందుల కోసం రక్షణ కోసం విద్యుత్ అమర్చాడు, చేపలకు వెళ్లి వస్తుండగా మార్గమధ్యలో విద్యుత్ తీగలు తగిలి వెంకటయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. శనగచేనుకు విద్యుత్ షాక్ పెట్టడం చట్ట విరుద్ధం మని, వెంకటయ్య మృతికి కారణమైన వెంకటరెడ్డి పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

28 నుంచి యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ -గండీడ్

డిసెంబర్ 28 నుంచి 30 వరకు నల్లగొండలో జరిగే ఆరవ రాష్ట్ర మహాసభ విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బోరు కృష్ణయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలో చిన్న వార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో దేవన్న, ఎంఈఓ జనార్ధన్ టీఎస్ యూటీఎఫ్ వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణలో యూటీఎఫ్ గత పదేళ్ళుగా తెలంగాణలో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణదేవి,మల్లేష్, సికిందర్‌లు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ. ఎం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (45) ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్న విస్తూ అర్జీలను కలెక్టర్‌కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీఓ ఇన్‌చార్జ్ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి

- కలెక్టర్ కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకం మొబైల్ యాప్ సర్వే పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్వే సందర్భంగా మండలాల వారీగా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన లబ్ధిదారుల వివరాలు, వాటిని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసిన వివరాలు అధికారులతో తెలుసుకున్నారు. ఆ వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని గ్రామ స్థాయిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలని పంచాయతీ జిల్లా అధికారికి ఆదేశించారు.ఎంపీడీవోలు సూపర్‌వైజర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, వారికి రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి, వారితో రోజుకు మూడుసార్లు నివేదికలు సేకరించాలని ఆదేశించారు. సూపర్‌వైజర్లు, సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పనిచేసి,వారి పనితీరును ఎంపీడీవోలు ప్రతిరోజూ పర్యవేక్షించాలని అన్నారు.బఫర్ సమయం తక్కువగా ఉన్నప్పుడు ఎంట్రీలు త్వరగా చేయాలని, అవి పూర్తయ్యేలా ఉదయం ప్రారంభించాలన్నారు. టార్గెట్ ఎప్పటికప్పుడు పూర్తిగా చేయడం అత్యంత ముఖ్యమని, లేకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అధికారులకు ఆదేశించారు. నెట్‌వర్క్ అందుబాటులో లేని ప్రాంతాల్లో, డేటా నమోదు కోసం పిజికల్ దరఖాస్తులను కూడా స్వీకరించాలని ఆదేశించారు.సిబ్బంది కొరత ఉన్నప్పుడు, అవసరమైతే ఇతర సిబ్బందిని సర్వే కోసం నియమించుకోవాలని అన్నారు. పాక్షికంగా సేవ్ చేసిన దరఖాస్తులను పరిశీలించి, నిజమైనవైతే మాత్రమే పాక్షిక స్థితిలో ఉంచాలని,లేదంటే పూర్తి స్థాయిలో నమోదు చేయాలని, అలాగే సర్వే ఎందుకు నిలిచిపోయిందో స్పష్టమైన కారణం నమోదు చేయాలని ఆదేశించారు. పీఎం ఆవాస్ యాప్‌లో సర్వేయర్లు అందరూ కేవలం ఆన్‌లైన్ ఆథెంటికేషన్ మాత్రమే చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ప్రగతి తప్పనిసరిగా ఉండాలని, సర్వేను సమయానికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ,డి.పి.ఓ శ్యామ్ సుందర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్, ఎంపీడీవోలు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిక్స్ వేతనాలు చెల్లించేవరకు పోరాటం

- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పీ.జయలక్ష్మి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనాలు చెల్లించేవరకు పోరాటం ఆపబోమని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పీ.జయలక్ష్మి అన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త బస్సు జాతా సోమవారం గద్వాలకు చేరిన సందర్భంగా పాత బస్టాండ్ లోని వైఎస్ఆర్ చౌరస్తా ఎదుట ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు . ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాలలోనే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ. 18000లు నిర్ణయించి అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో బస్సు జాతాను నిర్వహి స్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలం గాణగా మార్చడం కోసం క్షేత్రస్థాయిలో విస్తృత సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదని అన్నారు. గత కొన్ని సంవత్స రాలుగా ఆశా వర్కర్లు చేసిన సంఘటిత పోరాటాల ఫలితంగానే రూ.200 రూపాయల నుంచి రూ.9,500 వరకు వేతనాలు పెరిగాయని అన్నారు . తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమ స్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసామని, పోరాటాల సందర్భంగా ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం, అధికార యంత్రాంగం హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీలను అమలు చేయ కుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా ఆశావర్కర్లపై అధనపు పనిభారం మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు విమర్శించారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను కొత్తగా పరీక్షలు రాయాలని ఒత్తిడీ తీసుకురావడం సమంజసం కాదన్నారు. ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాలలో ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకోకపోతే దీర్ఘకాలిక ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చ రించారు. ఈ నెల 31 న నిర్వహించే బహిరంగ సభతో బస్సుజాతా ముగుస్తుందని ఈ సభలో భవి ష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డప్పులు ,బోనాలతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పాత బస్టాండ్ లోని బహిరంగ సభకు చేరుకున్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మమ్మ, సునీత , సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జి ల్లా అధ్యక్షుడు ఘట్టన్న , ఆశా వర్కర్లు కాంతమ్మ , లక్ష్మి , మాధవి , చెన్నమ్మ, సరస్వతి, యశోద పాల్గొన్నారు.

స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

స్థానికులకు పని కల్పించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల పూడూరు శివారులోని గోదాంను సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న యజమానులు జమ్మిచేడు, పూడూరు జంగంపల్లి, వీరాపురం, మెల చెర్వు, ఎర్రవల్లి తదితర గ్రామాలలో గోదాంలలో హమాలీ పని కల్పించుటకు ఒక్కొక్కరి వద్ద రూ. 30 వేల నుంచి రూ.50 వేల వరకు దాదాపు రెండు కోట్లకు పైగా వసూలు చేశారని , మరి ప్రస్తుతం ప్రారంభమైన గోదాంలలో వీరికే అవకాశం కల్పించకుండగా బీహార్ వాళ్లకు కల్పించడం తగదని అన్నారు. ఏడు సంవత్సరాల నుంచి ప్రారంభం కాకుండా గతంలో ఉన్న బడా నాయకులు దీన్ని మూయించుటకు అనేక రకాలుగా కుట్రలు పన్నారని , వారు కాకుండా మరో వర్గం రాజకీయంగా, ఆర్థికంగా, ఎదగొద్దని కుట్రతో అనేక ఇబ్బందులు పెట్టినప్పటికీ న్యాయపరమైన అన్ని ఇబ్బందులను పరిష్కారం చేసుకొని ప్రారంభమైందని పేర్కొన్నారు. వెంటనే లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాల్సిన బాధ్యత ప్రస్తుత యాజమాన్యం పై ఉందని అన్నారు. ఉపాధి కల్పించాల్సిన నాయకులే కుట్రతో మళ్లీ వీరికి ఉపాధి కల్పించకుండగా కుట్రలు పన్నుతున్నారని, దీన్ని అడ్డుకునేందుకు కార్మికుల తరఫున నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ గోదాం వల్ల ఒక్క కార్మికులే కాకుండా దాదాపు 200 పైగా లారీలు నడుస్తాయని , చిరు వ్యాపారాలు నడుస్తాయని, రెండువేల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఈ గోదాంపై రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. త్వరలో హమాలీ కార్మికులందరినీ సమావేశపరిచి వారి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబుతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు ప్రేమ్ రాజ్, రంగస్వామి, బలరాం నాయుడు, లక్ష్మన్న, గోపాల్ భూపతి, జమ్మన్న, అంజి, రమేష్, గొర్ల తిమ్మప్ప, దొడ్డన్న, రాజేష్, సుదర్శన్, సర్వేశ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ రైతుల దినోత్సవం



గట్టు : మండలం బలిగెర గ్రామంలో సమగ్ర గ్రామీణ అభివృద్ధి ఐ వి డి పి లో భాగంగా, ఎల్ టీ ఐ మైండ్ ట్రీ సహకారంతో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నాడు జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు డ్యాన్సులు స్పీచ్ పాటలు నిర్వహించారు డిప్యూటీ మేనేజర్ మాట్లాడుతూ రైతులకు ప్రత్యేకమయిన పండుగ ఈ దినోత్సవం అని, అన్ని పండగల లాగానే ఈ రైతుల పండగ జరుపుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులు రసాయన ఎరువులు వాడకం తగ్గించి ఆరోగ్యకరమైన వాతావరణం సృష్టించాలని రైతులను కోరారు అదేవిధంగా పాఠశాలకు దూరం అవుతున్న పిల్లలకి బలిగేర నుంచి మాచెర్ల వెళ్ళడానికి భవిష్య భారత్ ఎల్ టి ఐ మినీ ట్రీ తరపున సైకిల్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవిష్య భారత్ లైవ్లీ హుడ్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, హరి కృష్ణ, రామకృష్ణ పాఠశాల ఉపాధ్యాయుడు రఘు గోపాల్ , సీ ఓ లు, బల్గేర ప్రతాప్ హలీమ్, పార్వతీ, పరమేష్ గ్రామ రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పార్థీవదేహానికి నివాళి..

నవతెలంగాణ - ధరూర్

మండల కేంద్రంలో చాకలి తిమ్మక్క మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ.బండ్ల చంద్రశేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని భౌతిక దేహాన్ని పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ సవరన్న, వెంకటేష్, కోతులగిద్ద కరెప్ప, ఆంజనేయులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేటి నుంచి లక్ష్మీ చెన్నకేశవస్వామి ఉత్సవాలు

నవతెలంగాణ - గట్టు

గట్టు మండలంలోని మాచర్ల గ్రామంలో మంగళవారం నుంచి ఐదు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ ఉత్సవాలకు ఆయా మండలాల్లోని గ్రామాల నుంచి, కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా బ్ర హ్మోత్సవాలకు భక్తులు వస్తుంటారని పేర్కొన్నారు. ఉదయం పలకీసేవ , మధ్యాహ్నం అన్నదానం , సాయంత్రం 7 గంటలకు ప్రభోత్సవం నిర్వహిస్తారని పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆలయంలోని ప్రత్యేక పూజలు సాయంత్రం పల్లకీ సేవతోపాటు రాత్రి 11 గంటలకు రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రథోత్సవానికి గ్రామస్తులతో పాటు తదితర గ్రామాల నుంచి భారీ ఎత్తున భక్తులు, ప్రజలు పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కోరారు. అలాగే మంగళ వారం గ్రామంలోని నూతనంగా నిర్మించిన వాడిన సవరమ్మ దేవాలయం లోని నూతనంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

పీ.వీ నరసింహారావు ఘన నివాళి



నవతెలంగాణ - ఇటిక్యాల

పీవీ నరసింహారావు వర్ధంతిని ఎర్రవల్లి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ భారత రాజకీయాలలో అపరచాణిక్యుడు అనే పేరు గాంధీ నెహ్రూ కుటుంబాలకు చెందిన తొలి కాంగ్రెస్ నేతగా ప్రధాని పదవి కాలాన్ని పూర్తిచేసిన అరుదైన నాయకుడు అని అన్నారు. ప్రతిష్ట మైనారిటీ ప్రభుత్వాన్ని నిలకడగా నిబ్బరంగా ఐదేళ్ల నడిపించిన తెలుగు నేతృత్వం ఇవన్నీ తలుచుకోగానే గుర్తుకు వచ్చే పేరు పాములపర్తి వెంకట నరసింహారావు అన్నారు. సీతారామారావు రుక్మాబాయమ్మ పుణ్య దంపతులకు 28 జూన్ 1921న జన్మించారని పేర్కొన్నారు. వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రత్న బాయిలు పీవీ ని దత్తత తీసుకున్నారన్నారు. డిసెంబర్ 23, 2004న గుండెపోతుతో కన్నుమూశారన్నారు. ఆయన ఆత్మ శాంతి చేకూరాలని అన్నారు . ఈ కార్యక్రమంలో అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జోగుల రవి , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి , భాస్కర్ రెడ్డి , వెంకటన్న అల్లబకాస్ , బజారి , రాజ్ కుమార్ , శాంతన్న , ఎం వెంకటేష్ , బలరాం , నారాయణ , రాముడు , ఈదన్న , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూముల్లో బీటీరోడ్డు నిర్మాణానికి జిల్లా స్థాయి ఫారెస్ట్ కమిటీ ఆమోదం

- కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి మండలంలోని అంజనగిరి తండా, చెరువు ముందరి తండాలకు అటవీ భూముల గుండా బీటీ రోడ్లు నిర్మించేందుకు జిల్లా స్థాయి ఫారెస్ట్ కమిటీ ఆమోదించినట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఫారెస్ట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మండల పరిధిలోని అంజనగిరి తండా, చెరువు ముందరి తండాలకు అటవీ భూముల గుండా బీటీ రోడ్లు నిర్మించేందుకు జిల్లా స్థాయి ఫారెస్ట్ కమిటీ ఆమోదిస్తున్నట్లు చెప్పారు. పీఆర్ రోడ్డు నుంచి అంజనగిరి తండా వరకు బీటీ రోడ్డు వేసేందుకు 0.69 హెక్టార్ల భూమి, అదేవిధంగా చెరువు ముందలి తండాకు వయా పెద్ద తండా రహదారికి 0.91 హెక్టార్ల అటవీ భూమి కేటాయించేందుకు కమిటీ ఆమోదం తెలిపిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి తిరుమల రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, గిరిజన శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర సింగ్ తదితరులు పాల్గొన్నారు.